ABN
ఆంధ్రజ్యోతి



# 2న బాలాదేవి నృత్య ప్రదర్శన

చెన్నై, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ భరతనాట్య కళాకారిణి, ప్రొఫెసర్ బాలా దేవి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 'మౌళి-ఎ టైమ్‌లెస్ ట్రెడిషన్' పేరుతో ఆగస్టు 2న నృత్య, నాటక ప్రదర్శన జరుగనుంది. తిరువాన్మియూరులోని భరత కళాక్షేత్ర ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం ఈ కార్యక్రమం జరుగనున్నట్లు నిర్వాహకులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి ప్రవేశ రుసుం లేదని తెలిపారు. 'మౌళి-ఒక శాశ్వత సంప్రదాయం' అనేది పండరిపురం ఆధ్యాత్మిక వారసత్వం, వార్కరీ సంప్రదాయం నుంచి ప్రేరణ పొంది, లోతైన పరిశోధనతో రూపొందించిన భరతనాట్య ప్రదర్శన. ఈ ప్రదర్శన భక్తి, సమానత్వం, కరుణ, మాతృత్వం వంటి సార్వత్రిక విలువలను చాటి చెబుతూ ప్రేక్షకులను పండరిపురం పవిత్రయాత్రలో లీనమయ్యేలా చేస్తుంది. దీని గురించి బాలాదేవి మాట్లాడుతూ.. భక్తి, తత్వశాస్త్రం, మానవత్వం ఒకచోట కలిసే ప్రయాణాన్ని అనుభవిస్తూ, అంతర్గత యాత్రికులుగా మారడానికి ప్రేక్షకులకు 'మౌళి' ఒక ఆహ్వానమని, భరతనాట్యం ద్వారా తరతరాలను ప్రేరేపిస్తూనే వున్న సమ్మిళితత్వం, కరుణ, ఆధ్యాత్మిక సమానత్వం వంటి శాశ్వతమైన విలువలను పంచుకోవాలని తాను ఆశిస్తున్నానని తెలిపారు.